గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - కోటవురట్ల : స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అప్పల నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పై పోటీలు నిర్వహించారు. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణలో భాగంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతి ఒక్కరు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, క్రీడలు వినోదం విజ్ఞానం వంటి అంశాలపై పట్టు సాధించాలని గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామునాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ : కేంద్ర బిజెపి ప్రభుత్వము ఉపాధి కూలీ బడ్జెట్లను తగ్గిస్తూ ఉపాధి కూలీలు వలసలు పోయే విధంగా చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు అన్నారు బుధవారం గొలుగొండ మండలం సిహెచ్ ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా రామ్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వము ఉపాధి కూలీల బడ్జెట్ గతం కంటే తగ్గించుకుంటూ వస్తూ గ్రామాల్లో ఉన్న ఉపాధి కూలీలకు ఉపాధి అవకాశం లేకుండా వలసలు పోయే విధంగా ఆలోచన చేస్తూ వ్యాసంలో మండుటెండల్లో ఉపాధి పనులు చేసుకున్నప్పటికీ పని వద్ద టెన్ట్ కాని నీరు మజ్జిగ వంటివి ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాయని ఆయన అన్నారు అంతే కాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం వారిని పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని విరుచుకుపడ్డారు ప్రజలు ఎన్నుకోబడిన రానున్న ఏ ప్రభుత్వం అయినా ప్రజా పరిపాలనలో భాగంగా రోజుకి ఉపాధి హామీ పథకం కూలీ కూలి డబ్బులు 600 కు పెంచాలని 200 రోజులు పని దినాలు కల్పించాలని పని సమయంలో ఎవరైనా మరణించినప్పుడు ఉపాధి కూలీలకు పది లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఇచ్చి ఆదుకోవాలని అలాగే వివిధ ప్రభుత్వ రైతులు కల్పించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు మండల కార్యదర్శి కిల్లాడ అప్పలనాయుడు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగా తరగతులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు, ఆసనాలు వేయించారు. రాజా రామ్మోహన్ రాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజా రామ్మోహన్ రాయ్ స్పోకెన్ ఇంగ్లీష్, రామాయణం లో ఉన్న సుందరకాండ, భగవద్గీత శ్లోకాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సీతారామయ్య, ఎన్.టి. సీతారామ మూర్తి, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి : 33/11 కెవి పెద్దపల్లి ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి కొక్కిరాపల్లి ఫీడర్ సంబంధించి లైన్ మధ్య లో లైన్ మెయింటెనెన్స్ (చెట్లు తొలగింపు) నిమిత్తం బుధవారం నాడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొక్కిరాపల్లి, పెద్దపల్లి, రాంనగర్ వ్యవసాయ కనెక్షన్లు, ఎర్రవరం వ్యవసాయ కనెక్షన్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వ్యవసాయ పంపులకు విద్యుత్ సరఫరా ఉండదని దీనికి ప్రత్యామ్నాయంగా ఉదయం 5 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా చేయనున్నామని రైతులు గమనించి సహకరించాలని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

గంజాయి కేసుల్లో పట్టుబడిన వాహనాలు

ఈ నెల 28న బహిరంగ వేలం

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 28 న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి.హెచ్. కిరణ్ మనోళ్ళ మంగళవారం మీడియాకు ఓ ప్రకటన లో తెలియజేశారు. విశాఖ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించే వేలం పాటలో బజాజ్ డిస్కవర్ బైక్, టాటా వింగర్ వ్యాన్ లు ఉన్నాయన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.1000లు ధరావత్తు సొమ్ము 27.05.2024 సాయంత్రం 5 గంటలు లోగా చెల్లించి, ఆసక్తి గల పాటదారులు చోడవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణ లో నిర్వహించే బహిరంగ వేలం పాట లో పాల్గొనవచ్చును అని తెలిపారు. ఎక్కువ ధర కు వాహనముల పాడుకున్న వేలం దారుడు అదే రోజు జి.ఎస్.టి.తో సహా చెల్లించి వాహనములు స్వంతం చేసుకోవచ్చును అని తెలియజేసారు.

పాఠ్య పుస్తకాలు సిద్ధం : ఎంఈఓ సత్యనారాయణ

విశాలాంధ్ర - కె కోటపాడు : ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రభుత్వ స్కూళ్లలో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేయడానికి పాఠ్య పుస్తకాలు బుధవారం ఈ మండలానికి వచ్చాయి. మారిన సిలబస్ మేరకు అన్ని పుస్తకాలు ముందుగానే వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ తెలిపారు. పాఠశాలలు తెరిచిన వెంటనే వీటిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు. మండల పరిధిలో ఏడు జిల్లా పరిషత్ హై స్కూల్స్ ఒక కేజీబీవీ లో చదువుతున్నఒక్కో పదవ తరగతి విద్యార్థికి 11 పుస్తకాలు చొప్పున పాఠ్యపుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు మండలాలకు పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతున్న తీరును సమగ్ర శిక్ష సీఎంవో బి.శకుంతల పరిశీలించారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి సర్వేపల్లి డివిజన్లో అన్ని మండలాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని ఆమె విలేకరులకు తెలిపారు. బుధ గురువారాల్లో సబ్బవరం కే కోటపాడు దేవరాపల్లి చీడికాడ చోడవరం బుచ్చయ్యపేట రావికమతం మాడుగుల ఎంఈఓ లకు పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి గందరగోళం లేకుండా ముందుగానే పాఠ్యపుస్తకాలు మండలాలకు చేరడంతో విద్యార్థులందరికీ సక్రమంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఆమె వెంట ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం : ఆర్వో గీతాంజలి

విశాలాంధ్ర - నక్కపల్లి : జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపుకు సంబంధించి పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, 22 రౌండ్లు లెక్కింపు పూర్తవుతుందని ఆర్వో కె.గీతాంజలి బుధవారం చెప్పారు. ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్లతో కలిపి మొత్తం 22 రౌండ్లు వుంటాయని చెప్పారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం రెండు టేబుళ్లు ఏర్పాటు చేసే అవకాశం వుందన్నారు. లేదా 500 ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 2111 పోస్టల్బాలెట్ ఓట్లు పోలైనట్లు ఆమె చెప్పారు. నియోజకవర్గంలో 2,50,744 ఓట్లు వుండగా, 2,06,626 ఓట్లు పోలైనట్లు చెప్పారు. 292 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్లు, 22 రౌండ్లలో లెక్కింపు వుంటుందని చెప్పారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లెక్కింపు పాల్గొనే నిర్వహణ సిబ్బందికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సెక్షన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కౌంటింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఆర్వో గీతాంజలి చెప్పారు.

ముకుందపురంలో 'నవధాన్యాల సాగు నేలతల్లి బాగు' కార్యక్రమం

విశాలాంధ్ర - మాడుగుల : మండలంలోని ముకుందపురం గ్రామంలో నవధాన్యాల సాగు నేలతల్లి బాగు కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 4150 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నవ ధాన్యాలు 18నుంచి 30 రకాల విత్తనాలు రైతులు పొలాల్లో మే నెలలో ప్రబాళిక ప్రకారం చేసి విత్తనాలు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి వేయించడం జరిగింది. 45 రోజులు తరువాత భూమిలో కలియ దున్నాలని వివరించారు. ఈవిధంగా వేయించడం వలన భూమిలో భర్తన శాతం పెరుగు తుందని, భూమిలో, సూక్ష్మజీవులు పెరుగుతాయి, ముక్యంకు కావలసిన అన్నిరకాల పోషకాలు భూమికి అందుతాయని చెప్పారు. పంటలకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, పురుగులు తెగుళ్లు తట్టుకునే శక్తి పెరుగుతుందని, నేల ఆరోగ్యంగా ఉంటుంది, మంచి ఆరోగ్యాకరమైన పంటలు పండుతాయని మండల ఇన్‌చార్జ్ గండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు ప్రకాష్, హేమ సుందర్, నాగమణి, గోవిందమ్మ, నాగేశ్వరరావు, వరలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఆడియో అవసరాలకు వన్ స్టాప్ షాప్‌గా ఫ్లిప్‌కార్ట్ ఆడియో

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆడియో ప్రపంచంలో అవసరాలకు తగినట్లుగా సరైన పరికరాన్ని ఎంపిక చేసుకోవడానికి ఫ్లిప్‌కార్ట్ అన్ని విధాల దోహద పడుతుంది అని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ప్రీమియం సౌండ్ని కోరుకునే సంగీత ప్రేమికులైనా, గేమర్ అయినా లేదా నమ్మదగిన రోజువారీ ఇయర్‌బడ్స్ కోసం వెతుకుతున్న వారైనా కావాల్సినవి ఫ్లిప్‌కార్ట్ ద్వారా అందిస్తామన్నారు. సాటి లేని విలువ మరియు నమ్మకత్వం కాని దీటతో టాప్ బ్రాండ్ల నుండి ఆడియో ఉత్పత్తుల యొక్క విస్తృత ఎంపిక ఇక్కడ ఉందన్నారు. ఇందులో నో- కాస్ట్ ఈఎంఐ అవకాశాలు ప్రత్యేకమైన ఆఫర్లు ఉన్నాయన్నారు. ఫ్లిప్‌కార్ట్లో అత్యుత్తమ ఏస్సీ ఎంపికలు చేసుకోవచ్చన్నారు. రియల్ మి ఎయిర్ 5, వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2, ఓప్పో ఎన్కో బై నథింగ్ బడ్స్ వంటివి వున్నాయన్నారు.

కొండెక్కుతున్న కోడి మాంసం ధరలు ....

ఒక్కో చోట ఒక్కో ధర....

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం లో కోడి మాంసం ధరలు ఒక్కో చోట ఒక్కో విధంగా ఆకాశాన్నంటుతున్నాయి ని, మాంసాహారులు ఆందోళన చెందుతున్నారు. మాంసం ధరలు నియంత్రణ, ఆరోగ్యకరమైన కోళ్ళు పై పంచాయితీ పర్యవేక్షణ కొరవడటంతో ఒక్కో చోట ఒక్కో విధంగా రూ.200లు నుండి రూ..300లు పైగా అమ్ముతున్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు పంచాయితీ అధికారులు ఆరోగ్యకరమైన కోళ్ళు అమ్మకం సాగేలా స్పాట్ వేయాల్సి వుంది. చోడవరం మేజర్ పంచాయితీ లి మామూళ్ళ మత్తు, శానిటరీ ఇన్స్పెక్టర్ లేకపోవడంతో మాంసం దుకాణ దారులు ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారు. ఆరోగ్యకరమైన కోడి మాంసం అమ్మేందుకు, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన పంచాయితీ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మహిళా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వికాస్ యోగా సెంటర్‌లో అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారిణి ముత్యం లక్ష్మి (85) జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చోడవరం : అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారిణి ముత్యం లక్ష్మి (85) జన్మదిన వేడుకలను బుధవారం చోడవరం వికాస్ యోగా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు ఆరేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ముత్యం లక్ష్మి జన్మదిన వేడుకల్లో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు క్రీడా కారులు పాల్గొని ముత్యం లక్ష్మి ఖ్యాతిని కొనియాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చైనా, జపాన్ వంటి దేశాల్లో జావలిన్ త్రో, షాట్ పుట్, వాకింగ్ పోటీల్లో పలు బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు. దేశానికి, అనకాపల్లి జిల్లా చోడవరానికి కీర్తి సాధిస్తున్న లక్ష్మి కఠిన ముత్యం అని వేరొక్క పొగిడి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణమూర్తి, యోగా సభ్యులు అడపా భూలక్ష్మి, గోపాల్ రావు, సూరిబాబు, రామకోటి, గిరి, రత్న శ్రీ, పద్మావతి, రాధ, రాధిక, శిరీష, అనురాధ, సుజాత, మాతాజీ, విజయ, భవాని, కిరణ్మయి, రాజి, అనిత, జ్యోతి, సత్యవతి, కనకవల్లి, మహేశ్వరి, నాగేశ్వరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొ.జాతీయ, అంతర్ జాతీయ అంతర్జాతీయ పోటీల్లో షాట్ పుట్,జావలిన్, వాకింగ్ లలో పాల్గొని ఎన్నెన్ని పిల్లలు, బహుమతులు మరియు చైనా, జపాన్ మొ దేశాలలో జరిగిన పై పోటీలలో పాల్గొని మన చోడవరం పేరును ప్రపంచ వ్యాప్తంగా కీర్తి తెస్తున్న ముత్యం లక్ష్మిని వికాస్ యోగా సెంటర్ తరపున సన్మానించడం ఎంతో ఆనందం వ్యక్తం చేసారు. ఆమెకు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భగవంతుని దయవలనలో విశ్వాసం వ్యక్తం చేశారు.

అక్రమంగా మట్టి తరలింపు

లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న దళారులు

విశాలాంధ్ర - ఆనందపురం : వేసవికాలం వచ్చిందంటే మట్టి బకాసురులు పుట్టుకొస్తారు రైతులను లక్ష్యంగా చేసుకొని వారి యొక్క పంట పొలాల్లో సారవంతమైనమట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకి తరలించి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆనందపురం మండలంలోని భీమన్న దొరపాలెం పంచాయతీ పరిధిలో కోలవానిపాలెం,వెల్లంకివానిపాలెం , రైతులు పంట పొలాలు,చెరువు పోలం మట్టిని గత రెండు రోజుల నుండి 2 జెసిబి లు, 15 లారీలతో అక్రమంగా రవాణా చేసుకొని బట్టీలకు విక్రయిస్తున్నారు ఒక్కొక్క లారీ సుమారుగా 2500 నుంచి 3000 వరకు అమ్ముతున్నట్లు, రోజువారి 300 లారీలు మట్టిని రవాణా చేస్తున్నారు. అంటే రోజుకి వారి ఆదాయం లక్షలు లోనే రైతుకి ఏదో చెప్పి సారవంతమైన మట్టిని వారి స్వార్థం కోసం ఆదాయం చేసుకుంటున్నారు ఈ విషయంపై సంబంధిత వీఆర్ఓ కు తెలియపరచగా తమకు ఎటువంటి సమాచారం లేదని అలాంటివి ఏమైనా జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు రోజుల నుండి యదేచ్చగా మట్టిని తరలించినప్పటికీ వీఆర్వో తమకు సమాచారం లేదు అనడం ఆశ్చర్యకరంగా ఉందని స్థానిక ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.

పెద్దింటమ్మ వారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం గ్రామ దేవత పెద్దింటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నాయకులు పాల్గొని నాలుగో తారీఖున వెలువడ ఫలితాల్లో పశ్చిమ నియోజకవర్గం అడారి ఆనంద్ కుమార్ అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఆదేవిధంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వాలంటూ పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

బోడపాటి పరామర్శ ..

విశాలాంధ్ర - నక్కపల్లి : విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న మండలంలోని పెద్ద తీనార్ల గ్రామానికి చెందిన మైలపల్లి రమణమ్మను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు బుధవారం పరామర్శించారు. రమణమ్మ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన 50000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పెద్దతీనార్ల జనసేన నాయకుల తోపాటు సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, మైలపల్లి గిరీష్, చింతకాయల జగన్నాధరావు, గనగళ్ల వరహాల బాబు, మైలపల్లి నానాజీ తదితరులు పరామర్శించారు.

ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 300 ఇవ్వాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి 300 రూపాయలు ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము డిమాండ్ చేశారు. బుధవారం ఆయన హరిపాలెం, పెదపాడు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారీజు ఎంత వేతనం పడుతుందో తెలుసుకునే విధంగా పే స్లిప్పులు ఇవ్వాలని, ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలన్నారు. 30 శాతం వేసవి అలవెన్సు ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకి ఒకసారి పని చేసిన కూలి డబ్బులు ఇవ్వాలన్నారు . సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 600 ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శంకర్రావు, వెంకటలక్ష్మి, మంగ, రామలక్ష్మి, పుష్ప పాల్గొన్నారు .

కశింకోట పోలీస్ స్టేషన్‌కు రాంకో సిమెంట్ వారు 50 స్టాపర్లు అందజేత

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని తాళ్లపాలెంలో గల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు మూడు లక్షల 50 వేల విలువగల స్టాపర్లు నాయకుల ద్వారా కశింకోట పోలీస్ స్టేషన్ కు అందజేశారు. ఈ స్టాపర్లను కశింకోట సీఐ వినోద్ బాబు అందుకున్నారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ వి వీరపాండ్యన్, ఎం కణ్ణదర్, హెచ్ఆర్ మేనేజర్ ఎం యువరాజు మండలంలో ప్రమాదాలు జరగకుండా నివారించుటకు స్టాపర్లు అందజేసినట్లు తెలిపారు. అనకాపల్లి డీఎస్పీ అప్పలరాజు కు 75 స్టాపర్స్ ఇచ్చినట్లు తెలిపారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులను సీఐ వినోద్ బాబు, ఎస్సై కే రమేష్ అభినందించారు.

240 కేంద్రాలలో కొత్త బ్యాచ్‌లను ప్రారంభించిన బైజూస్

విశాలాంధ్ర - విశాఖసిటీ : బైజూస్ ట్యూషన్ సెంటర్లు (బిటిసిలు), భారతదేశంలోని అతిపెద్ద శక్తివంతమైన లెర్నింగ్ సెంటర్ నెట్‌వర్క్, 2024-25 అకడమిక్ సెషన్ కోసం వారి 240 స్థానాల్లో పూర్తి స్వింగ్‌లో బ్యాచ్‌లను ప్రారంభించాయి. బిటిసిలు కే-12 విద్యార్థుల కోసం తరగతి గది-ఆధారిత ప్రోగ్రామ్‌లను అందిస్తాయి, బైజూ యొక్క మొత్తం డిజిటల్ లెర్నింగ్ యూనివర్స్‌కు యాక్సెస్‌తో అనుబంధం ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి, బైజూస్ బిటిసిలకు వార్షిక రుసుమును కేవలం రూ. 36,000కి తగ్గించింది, ఇది ఇతర ట్యూషన్ తరగతుల కంటే మరింత తక్కువ, అదే సమయంలో పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రం మరియు డెలివరీ యొక్క చాలా ఉన్నతమైన నాణ్యతను అందిస్తోంది. బైజూస్, కూడా ఉపాధ్యాయుల పాత్రపై బలమైన ఆసక్తిని కనబరిచింది, గత రెండు నెలల్లో రోజుకు దాదాపు 1200 దరఖాస్తులను స్వీకరించిందని బైజు రవీంద్రన్, బైజూస్ వ్యవస్థాపకుడు తెలిపారు.

బీమా పంపిణీలోకి ప్రవేశించిన అప్‌స్టాక్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశపు ముఖ్యమైన సంపద నిర్వహణ వేదికలలో ఒకటైన అప్‌స్టాక్స్, తాను బీమా పంపిణీ వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు ఈ రోజు వెల్లడించింది. సంప్రదాయబద్ధంగా స్టాక్‌లు, ఎఫ్&ఓ, మరియు మ్యూచువల్ ఫండ్‌లలో ప్రోడక్ట్ అందించడం ద్వారా గుర్తింపు పొందిన అప్‌స్టాక్స్, ఇప్పుడు బీమా పంపిణీ రంగంలోకి ప్రవేశించటం సమగ్ర సంపద-నిర్వహణ వేదికగా అభివృద్ధి చెందే దిశగా అప్‌స్టాక్స్ సాధించిన గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. నేడు, స్టాక్‌లు, ఐపిఓలు, ఎఫ్&ఓ, కమోడిటీలు, కరెన్సీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పి2పి లెండింగ్, ప్రభుత్వ బాండ్లు, టి-బిల్లులు, ఎన్పీఎస్ లు, బంగారం, ఇన్సూరెన్స్ మరియు మరెన్నో ఆర్థిక సాధనాల కోసం ఒక-స్టాప్-షాప్‌గా అప్‌స్టాక్స్ నిలుస్తుంది. ఈ ప్రవేశంతో, కంపెనీ తన వినియోగదారులకు, వారి అవసరాలకు అనుగుణంగా బీమాను కొనుగోలు చేసేందుకు సరళమైన, పారదర్శకమైన మరియు అనుకూలీకరించిన అనుభవాన్ని అందించడం ద్వారా భారతదేశ బీమా ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

గొబ్బూరులో రాజా రామ్మోహన్‌రాయ్ జయంతి వేడుకలు

నివాళులర్పించిన జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి

విశాలాంధ్ర - కశింకోట : మండలం లోని గొబ్బూరు గ్రామంలో బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశంలో సతీ సహగమనం, బాల్య వివాహాల వంటి దురాచారాలను రూపుమాపడానికి కృషి చేసిన సంఘ సంస్కర్త రాజా రామ్ మోహన్ రాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి విచ్చేసి రాజా రామ్ మోహన్ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమణ మూర్తి మాట్లాడుతూ రాజా రామ్ మోహన్ రాయి భారతదేశంలో మొదటి సామాజిక మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. అతని విశేషమైన ప్రభావం రాజకీయ ప్రభుత్వ నిర్వాహణ విద్యా రంగాలలోనే కాకుండా హిందూమతం పైన కూడా కనబడుతుంది. అతను గొప్ప సంఘసంస్కర్త ,బ్రిటిష్ ఇండియా కాలంలో అప్పటి సతీ సాహగమన సాంఘిక దురాచారాన్ని రూపుమాపడానికి చాలా కృషి చేశారు. వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు. స్త్రీ విద్య కై పాటు పడ్డారు. బ్రహ్మసమాజం స్థాపించారు. ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి దేశంలో ఆంగ్ల విద్యా విధానానికి కృషి చేశారు. నాటి సమాజంలో సతీ సహగమన దురాచారాన్ని రూపుమాపేందుకు రాజా రామ్మోహన్ రాయ్ శక్తి వంచన లేకుండాపోరాడారు. భర్తను కోల్పోయిన మహిళను భర్తను కూడా బలవంతంగా సజీవదహనం చేసే దురాచారాన్ని బ్రిటిష్ ప్రభుత్వం రద్దు చేయడంలో రాజా రామ్మోహన్ రాయ్ కీలకపాత్ర పోషించారు. వితంతు పునర్వివాహాలు జరిపించడంతో పాటు స్త్రీ విద్య కోసం ఆయన ఎంతో కృషి చేశారు అని తెలియజేశారు. అనంతరం అందరికి స్వీట్స్ పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గొంతిన చిరంజీవి, ఆర్సీడ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బైనంశెట్టి రమణరావు, తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉగ్గిరాల రమేష్, కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు, గొంతిన నూకరాజు, మండల కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ బుద్ధ శ్రీను, పచ్చికోర శ్రీను, మళ్ల బాబు, పాల సంఘం అధ్యక్షుడు పప్పల అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏ విఎస్‌నాయుడు, బొడ్డు గోపి, సాయి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాలలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి

డిఎస్పి జిఆర్ ఆర్ మోహన్

విశాలాంధ్ర - యస్. రాయవరం : గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని నర్సీపట్నం డి.ఎస్.పి జి ఆర్ ఆర్ మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని రేవు పోలవరం దార్లపూడి గ్రామాలలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల జరిగిన సందర్భంగా చిన్నచిన్న సమస్య ఉన్న ఘర్షణలకు దిగరాదని సూచించారు. కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు ఎటువంటి వర్గాలకు పాల్పడకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి. అప్పన్న, ఎస్ఐ ఏ. విభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌ని ఢీకొన్న బైకు..ఒకరు మృతి

విశాలాంధ్ర - కోటవురట్ల : అతివేగంగా వస్తున్న బైకు సైకిల్ నీ ఢీ కొట్టడంతో సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎండపల్లి గ్రామానికి చెందిన గుడివాడ అప్పల నాయుడు (46) సైకిల్ పై తన పశువుల పాక వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సన్యాసి రాజుపాలెం గ్రామానికి చెందిన గంజ కన్నబాబు తన ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చి సైకిల్ పై వెళ్తున్న అప్పలనాయుడు ను ఎండపల్లి జంక్షన్ వద్ద ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో అప్పలనాయుడు రోడ్డుపై పడడంతో ముక్కు చెవి నుండి రక్తం కారి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు. మృతుడు అప్పలనాయుడు భార్య అచ్చియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.